554) కాంభోజి

ప॥ రావే అతడు నిన్ను రంతు సేసి పిలిచీని । తావులనే లోగుటే తగునేరుపు ॥

చ॥ బలిమి బెనగరాదు పాయపు వారికెల్ల । వలనైన చనవు చూపవలెగాని ।
కలిగిన వేడుకలు కైవ్రాల కుండాను । నెలవున గూడుటే నెరవైన నేరుపు ॥

చ॥ వాదులడువగరాదు వలచిన వారికెల్ల । సేదదీరి చెప్పినట్లు చేసుటే కాని ।
పోదిగొన్న కోరికలు పొది విచ్చకుండాను । సొదు వలె లోనౌట చక్కని నేరుపు ॥

చ॥ సిగ్గులు వడగరాదు సేసపాల వారికెల్ల । నిగ్గుల గాగిట గూడి నిక్కుటే కాని ।
అగ్గమై శ్రీవేంకటేశుడరసి నిన్ను గలసె । కగ్గులేక సుఖించుటే కడునేరుపు ॥